**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఎ.రాజశేఖర్ రెడ్డి**

**రిట్ పిటిషన్ నెంబరు.50/2015**

**ఉత్తర్వు:**

పిటిషనరు యొక్క కేసు ఏమనగా, తాను, హైదరాబాద్, చోటాబజార్, కబుతార్ ఖానా, సర్కిల్ 5 వద్ద గల నెం.20-2-182/1/ఎ,180, 182, నెంబర్లు గల ఇంటి యజమాని మరియు నివాసి అనియూ మరియు మూడవ ప్రతివాది, ప్రోద్భలంతో – రెండవ ప్రతివాది, దానిని కూల్చాలని చర్యలు తీసుకుంటున్నారు. తేది.17-11-2012 నాటి, నిర్మాణ అనుమతి పొందుట ద్వారా, పాన్లు ప్రకారంగా పిటిషనరు ఇల్లు నిర్మించినట్లు కూడా పేర్కొనబడినది. మరియు పిటిషనరుకు మరియు మూడవ ప్రతివాది మధ్య వివాదాలు ఉన్నవనియు, ఇల్లు కూల్చుటకు, మూడవ ప్రతివాది, అధికారులను వత్తిడి చేయుచున్నారు.

పిటిషనర్ తరపు విద్యావంతుడైన న్యాయవాది మరియు ప్రతివాదుల తరపు విద్యావంతుడైన న్యాయవాది వాదనలు వినినాము.

ప్రతివాదులు 1 మరియు 2ల యొక్క న్యాయవాది, ద్వారా చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించిన తర్వాత మాత్రమే చర్య తీసుకొనబడునని నివేదించబడినది.

దీనిని దృష్టిలో ఉంచుకుని, పిటిషనరుకు చెందిన ఇంటిని కూల్చుటకు చర్యలు చేపట్టుటకు ముందు న్యాయ నిబంధనలను అతిక్రమించి నిర్మించినట్లైతే, యధోచిత న్యాయ ప్రక్రియను అనుసరించవలెనని, ప్రతివాదులు 1 మరియు 2లు, ఆదేశించబడినారు.

పై ఆదేశములతో, రిట్ పిటిషన్ పరిష్కరించబడినది.ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేవు.

ఆ క్రమంలో, ఇతర పిటిషన్లు ఏవైనా ఈ రిట్ పిటిషన్లో పెండింగులో ఉంటే, అవి కూడా పరిష్కరించబడినవి.

**ఎ. రాజశేఖర్ రెడ్డి, న్యాయమూర్తి**

తేదీ: 07.01.2015